నేటి దినపత్రిక
# సూర్య
అన్నమయ్య
www.suryaa.com
గురువారం | 16 అక్టోబర్ 2025
పేజీలు 8



# తండ్రి అడుగుజాడల్లో తనయుడు

## -నాడు తండ్రి మైక్రో సాఫ్ట్,, నేడు కొడుకు గూగుల్



**రాజంపేట,మేజర్ న్యూస్:** తండ్రి నాడు భాగ్యనగరానికి మైక్రో సాఫ్ట్ తీసుకు వస్తే తనయుడు నేడు విశాఖపట్నం కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి తండ్రి అడుగుజాడల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం తనయుడు నడుస్తారని నిరూపించారని రాజంపేట టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖపట్నంలో గూగుల్ సంస్థ ఏఐ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు సుముకథ చూపడం పట్ల పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గూగుల్ సంస్థ ఏఐ ప్రాజెక్టుతో రాష్ట్రం దశాదిశా మారనుందనీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్‌పై నమ్మకంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు విశాఖ కు వచ్చిందని,లక్షల కోట్ల ఆదాయం తో పాటు ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం గా పనిచేస్తుందన్నారు.త్వరలో విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా దేశంలోనే మొదటి స్థానంలో నిలవనుందనీ,ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు పోవాల్సిన అవసరమే ఉండదనీ,విశాఖపట్నమే సాంకేతిక పరిజ్ఞానానికి అడ్డా గా మారనుందనీ, విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని ఆయన తెలియజేశారు. విశాఖలో డిజిటల్ కంప్యూటర్లకు అతి ముఖ్యమైన బ్రెయిన్ తయారు చేస్తున్నామని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు గూగుల్ ఏఐ గుండెకాయల పనిచేస్తుందనీ,డిజిటల్ యుగంలో ఆంధ్ర రాష్ట్రం ఆయువు పట్టు కాబోతుందనీ, భారత దేశం లో విశాఖపై అందరి చూపు ఉండేలా ప్రభుత్వం అభివృద్ధి చేయబోతుందని,నాడు తండ్రి మైక్రో సాఫ్ట్ తీసుకొస్తే,నేడు నారా లోకేష్ గూగుల్ తీసుకొచ్చి రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్తు అందిస్తున్నారనీ, గూగుల్ రాకతో దాదాపు రెండు లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయనీ,విశాఖ పారిశ్రామిక నగరమే కాకుండా, నాలెడ్జ్ హబ్ గా రూపాంతరం చెందబోతుందని,రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంత దూరమైనా వెళ్ళే శక్తి ,సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి ఉందనీ,అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ అష్ట కష్టాలు పడుతోందనీ, రాబోయే కాలంలో ఆంధ్ర రాష్ట్రాన్ని చూసి దేశంలోని మిగిలిన రాష్ట్రాలు అసూయపడేలా అభివృద్ధి ఉంటుందనీ,యువతకు ఉద్యోగ అవకాశాలు, రాష్ట్ర ఆర్థిక

మిగతా 2లో

# సమస్యల పరిష్కారం కోసమే "ప్రజా దర్బార్"

**-ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి**

**-సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో,,**

**- తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రజలకు వేగవంతంగా పరిష్కార మార్గాలు చూపేలా అధికారులు పనిచేయాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం రాజంపేట పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి చమర్తి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి అర్జీలు స్వీకరించిన అనంతరం ప్రధాన సమస్యలను సంబంధిత ఉన్నత అధికారులకు వేగంగా పరిష్కరించాలని పంపించడమైనది. అలాగే అక్కడికక్కడే పరిష్కరించదగ్గ సాధారణ సమస్యలను అక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ప్రతి నియోజకవర్గ కార్యాలయాల వరకు ప్రతి నాయకుడు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తున్నామని, పరిష్కార మార్గాలు ఉన్న ప్రతి సమస్యను తమ సమస్యగా తీసుకొని పరిష్కారం చేస్తామని, అలాగే గ్రామస్థాయిలో ప్రతి నాయకుడు కార్యకర్త కూడా క్రింది స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, అలా ప్రతి ఒక్కరూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన తెలియజేశారు. ప్రజా దర్బార్లో పెద్ద ఎత్తున మహిళలు తమ సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ ముఖ్య నాయకులు, ప్రజలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేవుడికే శటగోపమా?

**-ఆంజనేయుని స్థలాలకే దిక్కు లేదా!**

**-దేవస్థానానికి కేటాయించిన భూముల్లో నిర్మాణాలా,,,**

**-కొన్ని తొలగించి, మిగిలిన వాటిని వదిలేసారా,,,**

**రాజంపేట, మేజర్ న్యూస్:** దేవుడికే శటగోపం పెట్టే మానవులు ఎక్కువయ్యారు. ఆలయానికి ఇచ్చిన భూము లను కూడా స్వాహా చేసి ఇళ్లను నిర్మిస్తూ, అన్ని నా కాడికి అమ్ముకుంటూ గత ప్రభుత్వంలో మొదలైన ఆక్రమణల పర్వం నేడు ప్రభుత్వం మారిన పద్ధతి మాత్రం మారడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

మిగతా 2లో



సూర్య
www.suryaa.com



## వేలం పాట ద్వారా ఆర్టీసీ ఆదాయం రూ 2 లక్షల 85 వేలు



**రాజంపేట, మేజర్ న్యూస్:** వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ద్వారా మంగళవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణంలో నిర్వహించిన 12 ప్యాసింజర్ ఆటోలు 1 ట్రాక్టర్ వేలం పాటలో ఆర్టీసీకి రూ 2 లక్షల 85 వేలు ఆదాయం వచ్చినట్లు మదనపల్లి ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపో ఆవరణంలో 13 వాహనాలకు వేలం పాట నిర్వహించామన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి నిబంధనలు తెలియజేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, ఆర్టీసీ సిఐ కన్యాకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరుంపాడు కమ్మపల్లి గ్రామంలో తొండపు ఈశ్వరయ్య నాయుడు, అనసూయ కుమారుడు నవీన్ వైశాలి నిశ్చితార్థ వేడుకలకు ముక్కా వారి పల్లి టిటిడి కళ్యాణమండపం నందు ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జీ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలొ కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం శ్రీనివాస కళాశాలలో బుధవారం వైయస్సార్ విద్యార్థి విభాగం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరియు ఏపీజే అబ్దుల్ కలామ్ 94 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగింది కావున ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతమైన రామేశ్వరం లో 1931, అక్టోబర్ 15న జన్మించారు ఈయన చిన్నతనము నుంచి కష్టపడుతూ పేపర్ బాయ్ నుంచి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగారు. ఏ. పీ. జే అబ్దుల్ కలాం గారు మన దేశ యువతకు ఇచ్చిన సందేశం కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి.కష్టాలు నిన్ను నాశనం చేసేకి రాలేదు నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నువ్వు నిరూపించుకునేందుకు వచ్చాయి కష్టాలకు కూడా తెలియాలి నిన్ను సాధించడం కష్టమని కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఏంటో తెలుస్తుంది.3.విజయం అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్ గా మారడమే అని తెలియజేసారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, పేదరికంను తన పట్టుదల, దీక్షతో జయించిన మహనీయుడు ఏపీజె అబ్దుల్ కలాం. వీధి దీపాల కింద చదువుకుంటూ, తాను చిన్నతనంలో కన్న కలలను సాకారం చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శినికుడు. ఉన్నత చదువులతో ఇంజనీర్ , శాస్త్రవేత్తగా, భారతదేశం గర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ రక్షణ వ్యవస్థకు ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఊతంగా అందించి, మిస్సైల్ మ్యాన్గా అందుకున్న గొప్ప వ్యక్తి. కీర్తిని ప్రపంచ దేశాల సరసన అణ్వస్త్రదేశంగా భారత్ను నిలబెట్టి, ఎటువంటి అంతర్జాతీయ శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గం అని చాటిచెప్పడంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిది. ఆయన దేశానికి అందించిన సేవలకు రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవి ఆయనను అలంకరించింది. రాష్ట్రపతిగా ఆయన దేశంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రపతిగా పదవీకాలం పూర్తి అయిన తరువాత ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేశారు. క్రమశిక్షణ, దేశభక్తి, విజయాన్ని సాధించాలనే సంకల్పాన్ని యువతలో పెంపొందించేందుకు ఆయన చేసిన రచనలు కూడా స్ఫూర్తిదాయకం.. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస కళాశాల అధ్యాపకులు ఖదీర్, రవికుమార్ , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తండ్రి అడుగుజాడల్లో తనయుడు

**(మొదటి పేజీ తరువాయి)** అభివృద్ధి, భవిష్యత్తులో భారీగా పెట్టుబడిలే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందనీ, మాది పనిచేసే ప్రభుత్వం అని, పనికిమాలి రాజకీయాలను పట్టించుకోము అని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవుడికే శఠగోపమా?



**(మొదటి పేజీ తరువాయి)** వివరాల్లోకి వెళితే కూచివారిపల్లి పంచాయతీ లోని కొమ్మివారిపల్లి అరుంధతి వాడ లో సర్వే నెంబర్ 594లో ప్రజలు దాదాపు 25 సంవత్సరాలు ముందు ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మించుకున్నారు. ఆ దేవస్థానం కోసం అధికారులు కాళ్లు పట్టుకొని మరి గుడి అభివృద్ధికి 45 సెంట్ల స్థలాన్ని కేటాయించుకునేలా ఒప్పించుకున్నారు, అయితే ఆ స్థలాన్ని గత ప్రభుత్వంలో వైసిపి వారు కబ్జా చేస్తే నిర్మాణం నిర్మాణాలు కూడా చేపట్టారు. ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగము కొందరు వైసీపీ రాజకీయ నాయకులు అండతో గుడి స్థలం కబ్జా జరిగినా పట్టించుకోలేదు. అయితే ప్రభుత్వం మారినా సమీపంలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించినా మరి ఇక్కడ మాత్రం ఎన్ని ఫిర్యాదులు చేస్తున్నా తొలగించకపోవడం చూస్తుంటే ఇక్కడ ఆక్రమించుకున్న వారు మరొకరికి అమ్మి వేయడంతో ప్రస్తుతం కొందరు అటు వైపు రాకుండా గట్టిగానే అడ్డుపడుతున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

### ఆ నాయకులే రక్షణ కవచాలు ,,

ఆంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించి ఆక్రమణలకు అధికార పార్టీ ఆ నాయకులే రక్షణ కవచాలుగా పనిచేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇదే ప్రాంతంలో భారీ నిర్మాణాలను సైతం నేలమట్టం చేసిన అధికారులు ఈ దేవస్థానానికి సంబంధించి ఉన్న అక్రమ నిర్మాణాలపై కన్నీటి కూడా చూడకపోవడం పట్ల అధికారి పార్టీకి చెందిన ఇక్కడ ప్రమేయం ఉన్న నాయకుల మద్దతు ఉండడమే కారణమని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి కబ్జాల దెబ్బకు ఆంజనేయుడు కూడా అతితుడు కాదని కబ్జారాయుళ్ళను చూస్తే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గట్టి చర్యలు తీసుకుని ఆక్రమణంలో తొలగించాలని స్థానికులు కోరుకున్నారు.

## నకిలీ మద్యం సిండికేట్ బెల్ట్ షాపులు పై చర్యలు తీసుకోవాలి

### - సిఐటియు ఐద్వా డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జిల్లాలో నకిలీ మద్యాన్ని, సిండికేట్, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకొని వాటిని పూర్తిగా అరికట్టాలని సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం ఐద్వా జిల్లా నాయకులు, వై సుజాత, ఏపీ రైతు సంఘం, జిల్లా నాయకులు పంది కాళ్ల మణి, చిట్వేలు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మొలకలచెరువులు నకిలీ మద్యం తయారీ గుట్టు బయటపడటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఈ నకిలీ మద్యం, అధికార పార్టీ అండతో బయటపడటంతో కేసును నీరు గార్చకుండా ఉండాలంటే ఈ కేసును సిబిఐ కి అప్పచెప్పాలన్నారు. గ్రామాల్లో మాత్రం మంచినీళ్లు మాత్రం దొరకడం లేదని, మద్యం మాత్రం బెల్టు షాపుల ద్వారా ప్రభుత్వమే అమ్మకాల సాగిస్తుందన్నారు. గత ప్రభుత్వం కూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో మద్యం షాపులులో అమ్మకాలు చేసి, ప్రజల ఆరోగ్యాలను పాడు చేశారన్నారు. దశలవారీగా సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని అమలు చేయలేదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం సిండికేట్ ఐ ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పి నకిలీ మద్యం తయారుచేసి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నారన్నారు.తక్షణం నకిలీ మద్యం, బెల్ట్ షాపులో అరికట్టాలని సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సమన్వయ కమిటీ ఓ కన్వీనర్, విజయ్ నాని, స్థానిక ఐద్వా నాయకురాలు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి టాలెంట్ టెస్ట్ గోడపత్రికల ఆవిష్కరణ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక ఆద్వర్యంలోగత30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చెకుముఖి టాలెంట్ టెస్ట్ (సైన్స్ సంబరాలు) పోస్టర్లు ను బుధవారం స్థానిక హెూప్ మునిసిపల్ హైస్కూల్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జెవివి అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు టి.హరింద్రనాథ్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముఖి టాలెంట్ టెస్ట్ల ద్వారా విద్యార్థులలో సైన్స్పట్ల అవగాహన పెంచుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. 8,9,10వ తరగతుల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు యన్.చంద్ర, ఉపాధ్యాయులు బెల్లం సుధాకర్,వాణి,జబ్బార్,జయరాం, షర్మిళ, చిరంజీవి, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.8

## టపాసుల దుకాణాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి : డిఎస్పి మహేంద్ర



మదనపల్లె,మేజర్ న్యూస్ : టపాసుల దుకాణాలకు అనుమతులు తప్పనిసరి అని డిఎస్పి మహేంద్ర తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో రెండు దుకాణాలకు మాత్రమే పెర్మనెంట్ లైసెన్సులు ఉన్నాయని,మిగతావన్నీ తాత్కాలికమైనవేనన్నారు.ఇప్పటికే 20 దుకాణాలకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని,వారి దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో లైసెన్సులు మంజూరు చేస్తానన్నారు.నిర్వాహకులు నిబంధనలకు అనుగుణంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని డిఎస్పి తెలిపారు.అంతేకాకుండా ఎవరైనా లైసెన్సులకు దరఖాస్తులు చేసుకోకుండా,ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని,అలాంటి దుకాణాలను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇటీవల కాలంలో హంద్రీనీవా కాలువలో కొంతమంది ఈతలకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని,అది నిషేధిత ప్రాంతమని తెలిపారు.హంద్రీనీవా కాలవల్లోకి ఈతలకు వెళ్లడం,చుట్టూ పరిసర ప్రాంతాలలో మద్యపానం సేవించడం నిషేదమన్నారు.డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టి నిభందనలను అతిక్రమించిన వారిని గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## యూటీఎఫ్‌కు అతని సేవలు మరువలేనివి

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం వి.వి బిడికి నందు టీచర్‌గా పనిచేసి బదిలీపై జిల్లాకు వెళ్లిన శశికిరణ్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యాయులకు ఎన్నో సేవలు అందించాడు.అందరి మన్ననలు పొంది మంచి టీచర్‌గా పేరుపొందాడు అందుకు గాను మండల బృందం ఆయనను ఘనంగా సన్మానించడం జరిగినది.పూలమాల శాలువ మరియు ఒక చిరుకానుక ను ఇవ్వడం జరిగినది.ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు శంకర్ ,గౌరవ అధ్యక్షుడు నరేంద్ర రాజు, సహ అధ్యక్షులు రమణ మరియు ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ నాయక్ పాల్గొనడం జరిగింది

## కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన సదస్సు



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్వకాటిపల్లి సచివాలయం నందు కీటకజనిత వ్యాధుల గురించి గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతు దోమ పుట్టకూడదు, పుట్టిన దోమ మానవుని కుట్టకూడదు అని తెలియపరిచారు. ప్రతి వ్యక్తి ప్రతి కుటుంబం పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు. సిహెచ్ఓ హవిలా సిపిఆర్ గురించి ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి ఎంపీపీ స్కూల్ నందు చేతుల పరిశుభ్రత గురించి పిల్లలకు తెలియజేయడం జరిగినది.అలాగే మధ్యాన్న భోజనం పథకాన్ని తనిఖీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త వనిత, ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగింది.

## టిడిపి మండల అధ్యక్షునిగా జంగం శెట్టి సుబ్బయ్య.



**నందలూరు మేజర్ న్యూస్:**రాజంపేట నియోజక వర్గ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేట నందు నిర్వహించిన నందలూరు మండల సమస్థాగత సభ లో గతం లో టిడిపి మండల అధ్యక్షునిగా పని చేసిన జంగం శెట్టి సుబ్బయ్య ను తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ నియోజక వర్గంలో రాబోవు ఎన్నికల టిడిపి విజయానికి అందరూ కలిసికట్టుగా సమిష్టిగా పనిచేయాలి పిలుపు నిచ్చారు. మండలం లోని టిడిపి నాయకులను , కార్యకర్తలు ఒకే తాటి పై నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బి. సి. తాటి సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యెద్దల విజయ్ సాగర్, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల క్లస్టర్ పసుపులేటి ప్రవీణ్, సుధీర్, సుబ్బరాయుడు, నారపు శెట్టి శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు రక్ష సాయి సురక్ష వైద్యశాల



**పీలేరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పీలేరు పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల వారి గ్రౌండ్‌లో నెలకొల్పబడిన సాయి సురక్ష వైద్యశాల అధిపతి డాక్టర్ పి రమేష్ కుమార్ రెడ్డి చిన్నపిల్లలకు విశిష్ట సేవలు అందిస్తూ అనధి కాలంలోని అందరి అభిమానాలను పొందారు . వైద్యశాలను నెలకొల్పిన అనతి కాలంలోనే నియోజకవర్గంలోని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పురిటి బిడ్డల నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఇతని హస్తవాసి కూడా బాగుండడంతో పి రమేష్ కుమార్ రెడ్డిపై ఎలాంటి ఆరోపణలు రాలేదు. సాయి సురక్ష వైద్యశాలలకు పోతే చిన్నపిల్లలు త్వరగా కోలుకుంటారని అనే నమ్మకం తల్లులకు ఉన్నది. దీనికి తోడు సాయి సురక్ష పేరులోనే దైవత్వం ఉన్నది. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఫిట్స్, బ్లడ్ ఇన్ఫెక్షన్, కామెర్లు , విరేచనాలు, విష జ్వరాలు మొదలగు వ్యాధులకు ప్రత్యేక వైద్య చికిత్సల ఇస్తున్నామని రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు.

# దేశగొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి మరియు వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ పేర్కొన్నారు.అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక బైపాస్ రోడ్డు నందు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గుమ్మడికాయల చాంద్ బాషా మాట్లాడుతూ మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకరని,శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన అసలైన భారత రత్నమని కొనియాడారు.ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం అని,ఒక సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా ఎదిగిన కలామ్..అత్యున్నత పదవిలోనూ నిరాండబరమైన జీవితాన్ని గడిపారన్నారు.కలాం..రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారని,పదవీ కాలం పూర్తయ్యాక విశ్రాంతి తీసుకోకుండా..తనకు ఇష్టమైన బోధన పట్ల మక్కువ చూపారన్నారు.ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,బి.సి కాలనీ బావాజాన్, శ్రీకుర్తి శంకర్ రెడ్డి,బొంబాయి మోదిన్, కాలవపల్లి రాముమూర్తి (బిట్కాయిన్) మున్నిద్, రఫీ, డ్రైవర్ రామంజి,రఘు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు అలాగే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యన్ క్రిష్ణారెడ్డి సకలా సాంబశివయ్య, నాగభూషణం ,ఓలేటి ప్రసాద్, వాకా హరునాథ్ రెడ్డి, దేసు నరసింహులు, సైపుల్లా, దేసు నందని తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న హంద్రీ - నీవా కాలువ



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి కొత్తకోట మండలం,గట్టు గ్రామంలో గుండ్లపల్లి దగ్గర హంద్రీ - నీవా కాలువ తెగింది.దీంతో ఉచోళపల్లి చెరువుకి కృష్ణా జలాలు చేరుతున్నట్లు స్థానికులు తెలిపారు.మంగళవారం రాత్రి పిడుగులు,ఉరుములతో కూడిన భారీ వర్షాలకి తరిగోడు దగ్గర ఉన్న పంప్ హౌస్ కి విద్యుత్ అంతరాయం ఏర్పాడింది.నీరు పంపింగ్ కాకపోగా,నీరు రివర్స్ ఫ్లోయింగ్ వలన హంద్రీ నీవా కాలువ కాంక్రీటు లైనింగ్ తెగింది.దీంతో నీటి వృధాగా పోతున్నట్లు స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి హంద్రీ - నీవా కాలువకు మరమ్మత్తులు చేపట్టి,నీటి వృధాను అరికట్టాలని కోరారు.

# నకిలీ మద్యం కేసులో సూత్రధారులు వైసీపీ నాయకులే..?



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో బుధవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో సూత్రధారులు వైసీపీ నాయకులే అని, గత వైసీపీ ప్రభుత్వంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ ముందు తాగి మరణిస్తే దాని మీద ఏం చర్యలు తీసుకున్నారు.అలాగే రాష్ట్రంలో కల్తీ మద్యంతో వందల మంది మతిస్థిమితం కోల్పోయి మరి కొందరు చనిపోతే మీ వైసీపీ ప్రభుత్వంలో ఏం చర్యలు తీసుకున్నారు.ఏనాడైనా మీ గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కరినైనా సస్పెండ్ చేశారా.. ఎంక్వయిరీ చేశారా..ఏ ఒక్క చర్య తీసుకుపోగా నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుంటే చూసి ఓర్చుకోలేక ఓ పథకం ప్రకారం మీ వైసీపీ నాయకులు జోగి రమేష్ పథకం వేయించి జనార్ధన్ రెడ్డి దగ్గర అమలు చేయించి వైసిపి నాయకులైన కొడాలి శ్రీనివాస్ కట్ట రాజా దగ్గర అమలు చేయించి తెలుగుదేశం ప్రభుత్వంపై బురద సల్లాలని డైవర్ట్ పాలిటిక్స్ తప్ప మరొకటి కాదు.మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కల్తీ మద్యం గురించి తెలిసిన మరుసటిరోజే మా నాయకులను సస్పెండ్ చేయించి, దీంట్లో ఎవరున్నా సరే వదలొద్దండని సిట్ దర్యాప్తు చేయించి నకిలీ మద్యమూలాలను వెలికి తీసే ప్రయత్నంలో పక్షపాత ధోరణి లేకుండా ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం పై వైసీపీ నాయకులు ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు నమ్మరని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు పార్లమెంట్ కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కె.వి.రమణ మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి పార్లమెంట్ మహిళా కార్యదర్శి గంగాదేవి, మాజీ ఎంపీటీసీలు రమణారెడ్డి, చాంద్ బాషా, మూగి రవిచంద్ర, మౌలా సాబ్, నాయకులు భాస్కర్ రెడ్డి జనార్దన్ రెడ్డి, అశోక్, శ్రీనివాసులు, యర్రంరెడ్డి, రెడ్డప్ప, గోపాల్ రాజు, బుర్ర రమణ, రామదాసు, మునుస్వామి, శంకర, రాము, వేణుగోపాల్ బషీర్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త బోయినపల్లిలో అబ్దుల్ కలాం జయంతి

**రాజంపేట మేజర్ న్యూస్:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పి.యం.శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కే.భారతి ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా, భారత రాష్ట్రపతిగానే కాకుండా అరుదైన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. దేశ అణు, శాస్త్ర సాంకేతిక రంగాలకు సరికొత్త దిశను చూపించారని కొనియాడారు. పరిణతి, మానవతా విలువలను సమన్వయం చేసిన అసాధారణ వ్యక్తిత్వం ఆయన సొంతమని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.జనార్దన్, బి.శేషగిరి,శివప్రసాద్ గౌడ్,యస్.ప్రభాకర్ రావు, పి.విజయబాస్కర్, శ్రీరాములు,అనిల్ కుమార్, యన్.రాజయ్య, ప్రణవి,సువర్ణ సుందరి,దార్ల శ్రీనివాసులు ఆచారి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సాయిలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు భారతరత్న, మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాదని, పట్టుదల, కష్టపడి పనిచేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణాత్మకమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కలాం సాధారణ కుటుంబంలో పుట్టి అత్యున్నత పదవిని అధిరోహించడంఆయనజీవితంలోనిగొప్ప సందేశం అని అన్నారు. మానవతా విలువలు, కృషి, శ్రమపట్ల విశ్వాసం కలాం వ్యక్తిత్వంలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు. భారతదేశాన్ని శాస్త్రసాంకేతిక రంగంలో కొత్త దిశగా తీసుకువెళ్లిన గొప్ప శాస్త్రవేత్త అని, విద్యార్థులు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ అబ్దుల్ కలాం లా కలలు కనడం, వాటిని సాధించడానికి కృషి చేయడం ప్రతి విద్యార్థి ధ్యేయం కావాలి అని చెప్పారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ ఓటమి అనేది గెలుపు వైపు నడిపించే మొదటి అడుగు. ప్రయత్నం ఆపకపోతేగెలుపు ఖాయం అని విద్యార్థులను ప్రేరేపించారు. అబ్దుల్ కలాం జయంతిసందర్భంగా కళాశాలలో వివిధ పోటీలనునిర్వహించి,విజేతలకుమెడల్స్ సర్టిఫికేట్లు ప్రధానంచేశారు. అనంతరంముఖ్యఅతిథిని సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కె. రెడ్డయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ ఎం. సుబ్బారావుకి "గురు ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025" పురస్కారం




**రాజంపేట,మేజర్‌న్యూస్ :** మీరట్‌లోని ఆరాధ్య - ఏక్ ఎహ్సాస్ ఫౌండేషన్ ప్రకటించిన "గురు ఎక్సలెన్స్ అవార్డ్స్ - 2025"ను అన్నమాచార్య యూనివర్సిటీకిచెందినడాక్టర్ ఎం.సుబ్బారావు అందుకున్నారు. గురువుల సేవలను గౌరవించే ఈ అవార్డు కార్యక్రమం సెప్టెంబర్ 21, 2025న ఘనంగా నిర్వహించబడింది. విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ, విద్యా నాణ్యతను పెంపొందించడంలో విశేష పాత్ర పోషించినందుకు ఆయనను ఈ గౌరవానికి ఎంపిక చేశారు. డాక్టర్ సుబ్బారావు సేవలు విద్యా రంగానికి మార్గదర్శకంగా నిలుస్తూ, బోధన పరిశోధనలో ఆదర్శప్రాయమైన దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ విశిష్ట అవార్డు ఆయన విద్యా రంగానికి చేసిన కృషికి గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది. ఆయన విజయంపై అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయిబాబా రెడ్డి, ప్రో ఛాన్సలర్ శ్రీ అభిషేక్ రెడ్డి, సహచరఅధ్యాపకులు,విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు

# మిట్స్ ఐఐసీ ఆధ్వర్యంలో జాతీయ ఆవిష్కరణ దినోత్సవం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్),డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో మిట్స్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ స్టూడెంట్ కౌన్సిల్ (మిట్స్ ఐఐసీ) వారి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఆవిష్కరణ దినోత్సవం-2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్వైజర్ ఆర్ అండ్ డి డాక్టర్ ఆర్.తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ మన భారతదేశ శాస్త్రవేత్త మరియు భారతదేశ క్షిపణి మనిషిగా ప్రసిద్ధి చెందిన భారతరత్న గ్రహీత అయిన డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం జయంతిని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఒక దేశం ప్రగతి ప్రథంలో ముందుకెళ్లాలంటే ఆవిష్కరణలే దేశ భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ,నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు తమ సృజనాత్మక ప్రాజెక్టులనుప్రదర్శించి,వాటి ద్వారా సామాజిక సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రతిపాదించాల న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఆవి ష్కరణల ప్రోత్సాహకాలు అంది స్తున్నదని,వాటిని విద్యార్థులు అందిపుచ్చుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలోడాక్టర్ పి.రామనాథన్, ఐఐసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్.అనంతరామన్, బి.భాస్కర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలో చేరిన ఓబిలి గ్రామస్థులు

జిల్లా అధ్యక్షుల సమక్షంలో చేరిక



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట అన్నమయ్య జిల్లా బిజెపి పార్లమెంట్ ఆఫీస్ నందు బుజ్జమ్మ ఆధ్వర్యంలో పెనగలూరు మండలం ఓబిలి ప్రజలు కొంతమంది బిజెపి పార్టీలో చేరడం అయినది. జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అధ్యక్షత వహించడం జరిగినది,ఉపాధ్యక్షులు సునీత , స్థానిక నాయకు రాలు బుజ్జమ్మ మహిళా మోర్చా ఇంచార్జి శ్రీమతి ఆది లక్ష్మమ్మ పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్ , దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులుమొగరాజురమణయ్య, జిల్లా కార్యదర్శి నరేంద్ర, రాజంపేట పట్టణ అధ్యక్షులు వివి రమణ , పెనగలూరు మండల అధ్యక్షులు రెడ్డి కృష్ణ , ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ , పుల్లంపేట మండలము బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు మరియు నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ జిల్లా కార్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 98వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ సాయి లోకేష్ మాట్లాడుతూ ప్రముఖ సైంటిస్ట్ శాస్త్రవేత్తలుగా ఈ దేశానికి ఆయన కృషి త్యాగం ను గుర్తించి ఆయనను రాష్ట్రపతిగా ఎంపిక చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ కే దక్కుతుందని అన్నారు. ఆయన మరణాంతరము ఆయనకు భారతరత్నఇచ్చిఘనంగా గౌరవించడం జరిగినదనీ, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను నెరవేర్చాలని కోడూరు సీనియర్ నాయకులు ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ , రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు మొగరాజు రమణయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్,సునీత,జిల్లాకార్యదర్శినరేంద్ర , రాజంపేట పట్టణ అధ్యక్షులు వివి రమణ , ఉపాధ్యక్షులు వై రమణయ్య, ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్ ,జిల్లా కార్యదర్శి నరేంద్ర , రాజంపేట మండల అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి , పెనగలూరు మండల అధ్యక్షులు రెడ్డి కృష్ణ , సీనియర్ నాయకురాలు ప్రభావతమ్మ , సీనియర్ నాయకులు డాక్టర్ తోటరామయ్య , నందలూరు జయ కుమార్ రెడ్డి, రామాపురం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్యాట్ పోటీ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** క్యాట్- 25 పోటీ పరీక్ష ఫలితాల్లో లెవెల్-2కు ఎంపికైన 272 మంది శ్రీ చైతన్య విద్యార్థులను కడప జిల్లా డివిజన్ ఎ.జి.యం డి.రమణయ్య, ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా అభినందించారు. స్థానిక ఎస్.యన్. కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ నుండి గత నెల 16న నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ -25 కు హాజరైన 560 మంది విద్యార్థుల్లో ప్రతి ఇద్దరిలో ఒకరు లెవెల్ -2 కు ఎంపికై మరోమారు తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య కడప డివిజన్ ఏ.జి.ఎం రమణయ్య మాట్లాడుతూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి శ్రీ చైతన్య స్కూల్ రూపొందించిన టెక్నో, మరియు సి-బ్యాచ్ వంటి పటిష్టమైన అకాడమిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవెల్ టీచింగ్,మరియు అంకితభావంతో పనిచేసే అధ్యా పకులు కారణమని ఆయన అన్నారు.



# వెంకటరెడ్డి పల్లిలో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరుమండలం వెంకటరెడ్డి పల్లి గ్రామంలో సిమెంట్‌రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరైయ్యారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం సిమెంట్ రోడ్ పనులు ప్రారంభమవ్వడం పట్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ పార్టీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్కా రూపనంద రెడ్డి సారధ్యంలో ప్రజల దీర్ఘకాల స్వప్నం నెరవేరిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం టెంకాయ కొట్టిఅధికారికంగా రోడ్డు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగాఎమ్మెల్యేఅరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకుఅవసరమైనమౌలికవసతులు సమకూర్చడంతో పాటు వారి జీవితంలో అభివృద్ధి జరిగేలా చూడడంమాకూటమిప్రభుత్వబాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.



# రైతుల రక్షణే లక్ష్యం



- అడాప్ట్ 4 ఆర్ ప్రాజెక్ట్ ద్వారా అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ప్రారంభం
- వాతావరణ మార్పులకు రైతులు సన్నద్ధం కావాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు పైలెట్ ప్రాజెక్టుకు అన్నమయ్య జిల్లాలోని లక్కిరెడ్డిపల్లి చిన్నమండెం మండలాలు ఎంపిక కావడం సంతోషకరమని, రైతులు వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రభావాలకు సన్నద్ధంగాఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులు మరియు రైతులకు సూచించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్స్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం రెండు రోజుల జిల్లా స్థాయి వర్క్‌షాప్‌లో లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఉపాధి మార్గాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియాలో ఒరిస్సా తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ మూడు రాష్ట్రాల్లో పైలెట్ ప్రోగ్రామ్‌గా ఎంపిక కావడం అందులో రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలోని వెనుకబడిన మండలాలుగా ఉన్న లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం ఎంపిక కావడం ఆనందించ దగ్గ విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణ అన్యూహ మార్పులు రావటం పెద్ద సమస్యగా మారిందని వర్షాలు పడే కాలంలో వర్షాలు తక్కువగా ఉండడం పంటలు పండే సమయంలో వర్షాలు రాకుండా ఆగిపోవడం అలాగే పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాలతో పంట నష్టాలు జరగడం జరుగుతున్నదని ఇలా వ్యవసాయ రంగం సైకిల్ పూర్తిగా దెబ్బతినడం జరుగుతున్నదని అన్నారు.అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన సమయం లోని అనుభవాన్ని ప్రస్తావిస్తూ, అకస్మాత్తుగా మారే వర్షపాతం వల్ల ఏ విధంగా పంటలు దెబ్బతింటాయో ప్రత్యక్షంగా చూశాను. అందుకే ఇలాంటి ప్రాజెక్టులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి, అని పేర్కొన్నారు .రైతులకు వాతావరణ మార్పుల గురించి అవగాహనకల్పించివ్యవసాయంలోతీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియ జేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ అడాప్ట్ 4 ఆర్ ప్రాజెక్ట్ కింద లక్కిరెడ్డిపల్లి మరియు చిన్న మండెంమండలాలనుఎంపికచేసినట్లు తెలియ జేశారు. ఆ మండలాలో రైతుల జీవనాధార కార్యకలాపాలు, పంట పద్ధతులు, వాతావరణ పరిస్థితులు మొదలైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేసి, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులు, అధికారులు కలిసి ఒక సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి, ఈ ప్రాజెక్ట్ ద్వారా గరిష్ట ప్రయోజనం పొందేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.జిల్లా, మండల,గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని ఎప్పటికీ అప్పుడు సమాచారాన్ని పంచుకొని ఏ విధంగా ఒక మంచి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి ఈ ప్రోగ్రాం నుంచి మన రైతులందరూ ఏ విధంగా పొందగలుగుతారో అది యాక్షన్ ప్లాన్ తయారు చేసి ముందుకు వెళ్ళాలని ఈ ప్రోగ్రాం ఎక్కువ శాతం లబ్ధి చేసుకూర్చే విధానంగా పని చేయాలని సూచించారు. జాతీయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలాజీ త్రిపాటి మాట్లాడుతూ ఈ పథకం మన దేశంలోమూడు రాష్ట్రాలలో అమలు అవుతున్నదని ఆంధ్రప్రదేశ్ నందు అన్నమయ్య జిల్లా లోని చిన్నమండెం మరియు లక్కిరెడ్డిపల్లి మండలాలు 20 గ్రాములలో యందు రైతుల జీవన విధానం మార్పులకు దోహదమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి జి. శివ నారాయణ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నందు వర్షా బావ పరిస్థితుల వలన రైతాంగం వరుస కరువులను చవిచూడాల్సిన పరిస్థితి వస్తుందని వీటిని ప్రత్యామ్నాయంగా ఈ పథకం ద్వారా గ్రామస్థాయిలోని చిన్న సన్న కారు రైతులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ వ్యవసాయ రైతు సాధికార సంస్థ ప్రతినిధి సౌమ్య మాట్లాడుతూ ఈ పథకం నిర్వహించడానికి జిల్లా పకృతి వ్యవసాయ విభాగం నొడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని దీని ద్వారా ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుతూ రైతుల జీవన విధానాలను మార్పు చేయడానికి దోహదపడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి బి. వెంకట మోహన్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, జిల్లా పశు సంవర్ధక, పశుసంవర్ధక శాఖ అధికారులు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి,జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారి సుస్మిత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్ రెడ్డి, అటవీ శాఖ జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులు, ఎన్జీవోస్, మరియు ఎఫ్ పిఓ, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు గాలికి వదిలేసి నాయకులు, అధికారులు...?

- ఎన్నికల సమయంలో అవి చేస్తాం.. ఇవిచేస్తాం అంటారు
- గెలిచిన తర్వాత మొఖం చాటేస్తారు
- నెల రోజులుగా ఆర్‌యుబి నీటితో మునిగిన పట్టించుకోలేదన్న ప్రజలు
- రైల్వే వారుడి అని స్టేట్ వారు, మాకు సంబంధం లేదని వారు
- సామాన్య ప్రజల కష్టాలు కానరావడం లేదు



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలో నాయకులు తమ స్వలాభం కోసం తప్ప ప్రజల సమస్యలపై స్పందించే విధంగా లేరని ప్రజలు విమర్శి స్తున్నారు. ఎన్నికల సమయంలో అవి చేస్తాం.. ఇవి చేస్తాం అంటూ వచ్చి ఓట్లు వేయమని కోరడం, గెలిచిన తర్వాత ప్రజల దగ్గరకు కూడా రావడానికి ఇష్టపడని నాయకులు ఉన్నారని అంటున్నారు. గత నెల నుండి రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యు బి) లోనికి వర్షపు నీళ్లు వచ్చి వెళ్ళడానికి దారి లేక ప్రజలు అవస్థలు పడుతున్న పట్టించుకున్న నాయకులు లేరంటే యంత అధ్వానంగా ఉన్నారో అర్థం అవుతుంది. నిరంతరం రైలు వస్తూ ఉండడం తో రైల్వే గేటు వేయడం జరుగుతుంది. ఉదయం విద్యార్థులు, ఉద్యోగస్తులు, హాస్పిటల్లో వెళ్లే వారి కష్టాలు అన్ని ఇన్ని కావు. ప్రస్తుతం ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి ను నీళ్లు తొలగించి ప్రజల రాకపోకలు కలిగేలా చూసే నాయకుడు లేకపో యారు అని ప్రజలు వాపోతున్నారు. కనీస వసతులు కల్పన లో నాయకులు, అధికారులు విఫలం అయ్యారు అని అంటున్నారు. నాయకులు చెప్పే సమాధానం వింటే నవ్విపోదురుగా అన్నట్లు ఉంటుంది. వారు చెప్పే మాటలు రైల్వే అండర్ బ్రిడ్జి అనేది రైల్వే అధికారులు కు సంబంధం అని మేము అక్కడ పనులు చేయడానికి వీలులేదని చెప్పడం ఆశ్చర్యం కలిగి స్తుంది. నెల రోజులుగా వర్షపు నీటితో నిండి ఉన్న దానికి ప్రత్యామ్నాయం చేయలేక పోవడం దారుణం అని, ఒక్క సారి అయితే ప్రజలు, ప్రయాణికులు సర్దుకుపోగలరు, సంవత్సరం లో ఎప్పుడు వర్షం వచ్చేనా ఇదే తంతు దీనికి పూర్తి పరిష్కారం లేదా..? అని ప్రజలు అంటున్నారు. సమస్య ఉన్న చోట దానికి పరిష్కారం దిశగా ముందుకు పోవాలని ఆలోచన నాయకుల్లో లేకపోవడం ఏమిటో..? అని విమర్శిస్తున్నారు. సామాన్యులు ఓట్ల కోసం మాత్రమే పనికి వస్తారా..? వారి సమస్యలు గాలికి వదిలేశారా ..? అని అంటున్నారు. వేచి చూడాలి దీనికి పరిష్కారం దొరుకుతుందా..? మాకు సంబంధం లేదని గాలికి వదిలిస్తా రో ..వేచి చూడాలి...



# అన్నిహంగులతో విడుదలకు ముస్తాబవుతున్న విధాత సినిమా

- ఏబిసి ప్రొడక్షన్స్,మణికంఠ రాజేంద్రన్ దర్శకత్వంలో రూపకల్పన
- నిర్మాత,కథానాయకుడిగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి






**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నిహంగులతో త్వరలో వెండితెరపై ప్రేక్షకుల ముందు థియేటర్లలో విడుదలకు విధాత చిత్రం ముస్తాబవుతోంది. మదనపల్లెకి చెందిన ప్రముఖ సమాజసేవకుడుడాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారిచే ఏబిసి ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో చిత్రం నిర్మాతగా కథానాయకుడిగా నటించారు. చిత్ర దర్శకులు ,కెమెరామెన్,ఎడిటర్ మణికంఠ రాజేంద్ర బాబుచే తెరకెక్కించారు.హైదరాబాద్ చెందిన సాంకేతిక నిపుణులతో పూర్తిస్థాయిలో విధాత చలన చిత్రం తెరకెక్కింది.ఈ చిత్రానికి కథా రచయత అప్పల బట్ల సురేష్,గాయకులు సింధూజా శ్రీనివాస్, సురేష్ కాగా నటీనటులు మదనపల్లెకి చెందిన వారే కావడం విశేషం.మదనపల్లి ముఖ్య కేంద్రంగా తెరకెక్కిన చలన చిత్రం విధాత.ఈనెలలో హైదరాబాదులో ప్రీమియర్ షో ప్రదర్శనకు చిత్ర నిర్మాత,దర్శకులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా వెండితెర సీనియర్ నటుడు ఓ ప్రధాన పాత్రలో నటిం చడం జరిగిందని వినికిడి. డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఇప్పటికే ఏబిసి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది.అలాగే విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులుగాను, స్వర్ణ కారులు సంఘం జాతీయ కార్యదర్శిగాను, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మనుగాను బాధ్యతలు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర,జాతీయ అధ్యక్షులుగాను బాధ్యతలునిర్వహించారు.ఈనేపథ్యంలో ఆయన లో దాగివున్న కళాకారుడు విధాత చిత్రం ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. అద్భుత నటనతో ప్రేక్షకుల మన్ననలు అందుకొనే విధంగా తన నటనను ఈ చిత్రంలో ప్రదర్శించారు. ప్రేక్షకులు అందరిస్తే మరిన్ని మంచి చిత్రాలు నిర్మాణానికిఇక్కడనుండి ఊపిరి పోసుకోనున్నాయి. సగటు మనిషి జివితంలో జరిగే అనూహ్య మార్పులతో,అనుకోని సంఘటనలు పూర్తి స్థాయినిడివితో పాటు,వర్తమాన చలన చిత్రాల నిర్మాణంలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలతో,ప్రేక్షకులు అభిరుచికి తగిన అన్ని హంగులతో విధాత చలన చిత్ర నిర్మాణం జరుపుకుంది.మదనపల్లికు చెందిన నటీనటులు,నటనకు వారి నటన ప్రతిభకు ,దర్శకులు వారి నుండి రాబట్టిన విధానం అన్ని వర్గాలప్రేక్షకులనుమంత్రముగ్ధులని చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు.ఈ చిత్రంలో ఈశ్వరయ్య ఒక చిన్న సాధారణ రైతు కూలీ.తన జీవితంలో తనకుటుంబాన్నిసర్వసాన్నికోల్పోతాడు. అనంతరం తన బావ ద్వారా తన జీవితంలో కొత్త ప్రస్థానాన్ని ప్రారంభిస్తాడు.ఈ నేపథ్యంలో తన కుటుంబం తనకు దూరం కావడానికి కారణమైన విలన్ కు ఎలాగుణపాఠంచెప్పిసమాజానికిఎలా ఉపయోగపడ్డారోకథాంశంతోసినిమాముందుకు సాగుతుంది.

# కడప జిల్లా అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో హేమావతికి సత్కారం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా అర్చక పురోహిత సంఘం ఆధ్వర్యంలో హేమావతి కి సత్కారం శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డు మెంబర్గా నియమితులైన కడప శంకరాపురం నియోజకవర్గ నివాసి ట్రాన్స్పోరం శీను సతీమణి పెనగలూరు హేమావతిని కడప జిల్లా అర్చకపురోహిత సంఘం అధ్యక్షులుపిడతల గోపాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సంఘం తరుపున. సత్కారం జరిగింది హేమావతి గత. 40. సంవత్సరాలగా టిడిపిలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఎంపీటీసీగా మాజీ కార్పొరేటర్‌గా సేవలందించారు కార్యక్రమం లో సంఘం నాయకులు బ్రాహ్మణపల్లి చంద్రమౌళి శర్మ శ్రీధర శర్మ అజెయ్ శర్మ. సొట్టు సాంబమూర్తి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రసాద్ రావు మాజీ కార్పొరేటర్ సురేష్ బాబు జగదీష్ శర్మ. మన్నెం శ్రీనివాసులు పాల్గొన్నారు



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఓబుళవారిపల్లి మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలోకోర్లకుంటక్రాస్ రోడ్డు నందు మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, నియోజకవర్గం ఇంచార్జి గడ్డం చెంగల్ రాజు , సీనియర్ నాయకులు వి.టీ చెంగల్ రెడ్డి ఇంటిదగ్గర ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం ఆర్ ఎఫ్ రాళ్లచెరువు పల్లి గ్రామం జెట్టి వెంకట రమణ కి,కోర్లకుంట గ్రామం వెంకటసుబ్బమ్మ కి ,వి.లలితమ్మకి,గోబురవారిపల్లి గ్రామం అక్కమ్మగారి అశోక్ శ్రీకాంత్‌కి, బుర్రు నాగేశ్వరావుకి మొత్తం 4,80,000 రూపాయలు చెక్కులు పంపిణీ చేయడంజరిగింది,ఈకార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ శంకర్యయ, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిజై.కేశవరాజు,వేణుగోపాల్‌రెడ్డి,రాజేష్‌వర్మ,శశిధర్ రెడ్డి, నరసింహులు, చలపతి,సాయి, తేజబిజెపి పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిస్వార్థ దేశ సేవకుడు ఏపీజే అబ్దుల్ కలాం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్** : మండల పరిధిలోని కొత్తపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని హెచ్ఎం జి.పి హైమావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట క్లస్టర్ హెచ్.ఎం అలీ అక్బర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం నిస్వార్థ దేశ సేవకుడని కొనియాడారు. పేదరికం నుండి విద్య ద్వారా రాష్ట్రపతి స్థాయికి ఎదిగినటువంటి ఆయన అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. ఎస్ టి యు మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ దేశ రక్షణ రంగానికి ఆయన చేసిన కృషి వల్లే నేడు భారతదేశం రక్షణ రంగంలో బలంగా ఉందన్నారు. "మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా"గా బిరుదు ప్రజలచే ఆయన పొందారన్నారు. హెచ్.ఎం జిపి హైమావతి మాట్లాడుతూ విద్యార్థులు ఆయన కలలుగన్న భారతదేశానికి పునాది రాళ్లు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సుధారాణి, పూర్ణిమ,మునిలత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్దిన వెంకటస్వామి నాయుడు భౌతిక కాయానికి శ్రద్ధాంజలి : కస్తూరి

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలంలోని చియ్యవరం కమ్మపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఆర్ డబ్ల్యూ ఎస్ , డిఈ మద్దిన మహేశ్వర నాయుడు తండ్రి మద్దిన వెంకటస్వామి నాయుడు అకస్మాత్తుగా స్వర్గస్తులైనందున బుధవారం వారి స్వగృహం నందు వారి భౌతికకాయానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఇన్చార్జి , టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడుతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు కె బుడుగుంట పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, సర్పంచ్ హరి, చాకిరేవుకోన నీటి సంఘం అధ్యక్షులు మద్దిన సుబ్బరాఘవులు నాయుడు, సుబ్రహ్మణ్యం రాజు, బూత్ ఇంచార్జ్ ఏదోటి సత్యనారాయణ, ఏదోటి జ్యోతి రామ్ కస్తూరి శివ తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చైతన్య సంస్థలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** దేవత నగర్ నాలుగవ నెంబర్ రోడ్డు నందుగల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో భారతదేశ 11వ రాష్ట్రపతి మిసైల్ మాన్ ఆఫ్ ది ఇండియా డాక్టర్ ఎ.పి. జె.అబ్దుల్ కలాం చిత్రపటానికి ఉపాధ్యాయులు పిల్లలు ఘన నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ జివిఎస్ బాబు మాట్లాడుతూ భారతరత్న పద్మ భూషణ్ పేపర్ బాయ్ పేరొందిన ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడల్లో నేటి యువత నడవాలని కొనియాడారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఒక శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా పేరుందినా కూడా చివరి క్షణంలో ఆయన చెంత నాలుగు జతల బట్టలతో పాటు 2500 పుస్తకాలు ఉన్న నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన మహోన్నతమైన వ్యక్తి




అని కొనియాడారు.నేటితరం యువత కూడా పుస్తకాలుచదవడంఒక వ్యాపకంగా మార్చుకోవాలని,సెల్ ఫోనులకు బానిస కాకుండా ఉండాలి, కష్టపడి జీవించి కలలను సాధించుకోవాలని పిల్లల్లో స్ఫూర్తి కలిగేలా మాట్లాడారు.ముత్తు ఆంగ్ల మాధ్యమ పిల్లలు వారి ఉపన్యాసాలతో పాటల ద్వారా కలాంకి నివాళులర్పించారు. అదేవిధంగా శ్రీహిత హాస్పిటల్ డాక్టర్ రూపేష్ పుష్యమి నక్షత్రం సందర్భంగా చైతన్యస్ వచ్చింది సేవా సంస్థలోని చిన్నారులకుస్వర్ణామృతంఅందించారు. గత మూడునెలలుగా ప్రతినెల ఈ స్వర్ణామృతం కార్యక్రమం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు జరపడం ఈ చిన్నారుల మేధాశక్తికి తమ వంతు సహాయ, సహకారాలు అందించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ రూపేష్ తెలి పారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉపాధ్యాయ బృందం,పిల్లలు మరియు ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం తయారీ సూత్రధారులు వైఎస్సార్సీపీ నాయకులే

**– కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేయడం సమంజసం కాదు – టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు విమర్శలు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :**
నకిలీ మద్యం తయారీ సూత్రధారులు, పాత్రధారులు వైకాపా నాయకులేనని టిడిపి సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ సుకుమార్ బాబు ఆరోపించారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ములకలచెరువు, నర్సీపట్నంలో బయటపడ్డ అక్రమ మద్యం తయారీ అంశం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు.దీనిపై టిడిపి అధిష్టానం లోతుగా దర్యాప్తు చేపట్టిందని,తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ దాసిరిపల్లి జయచంద్రా రెడ్డిని సస్పెండ్ చేసిందన్నారు.అయితే ఈ అంశాన్ని వైసీపీ వారి అనుకూల మీడియాలో కల్తీ మద్యం తయారీ వెనుక టిడిపి నాయకుల హస్తం ఉందని,నారావారి సారా అని కథనాలు రచించడం సిగ్గుచేటని విమర్శించారు.బడుగు, బలహీన,మైనార్టీ,కార్మిక కర్షకుల అభ్యున్నతి కోసం



నాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని,ఆయన ఆశయసాధన కోసం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు కృషిచేస్తున్నారని కొనియాడారు.15 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఏనాడు అవినీతి,అక్రమాలకు పాల్పడలేదన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైపోయిందన్నారు.మద్యం విక్రయాలలో వైసిపి నాయకులు కోట్లు దండుకున్నారన్నారు.నకిలీ మద్యం తయారీలో ఏ1 నిందితుడుగా ఉన్న జనార్ధన్ రావు వైసిపి మాజీ మంత్రి జోగి రమేష్ హస్తం ఉందని, ఆయన ఆదేశాల మేరకే అక్రమ మద్యం తయారీ చేస్తున్నామని వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్ర పరిస్థితులను చక్కబెట్టేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.తప్పు చేసిన వారిని వైసీపీ వెనుకేసుకొస్తే,టిడిపి శిక్షిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో అవినీతి,అక్రమాలకు తావు లేదన్నారు.తప్పు చేసిన వారు శిక్షల నుండి తప్పించుకోలేరని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఇలాంటి ఆరోపణలు మాని, రాష్ట్రఅభివృద్ధికిసహకరించాలని హితవు పలికారు.

# టిడిపి నాయకులు గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** టిడిపి గ్రామస్థాయి నాయకులుగ్రామస్తులసమస్యలనుతెలుసుకుని అధికారుల ద్వారా పరిష్కరించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల అభివృద్ధికార్యాలయంలోమండలస్థాయి అధికారుల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి నిధులు సమకూర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని. ప్రతి గ్రామంలోనూ భూ సమస్యలు ఉంటాయని రేషన్ కార్డులు పెన్షన్లు ఇంటి నివేశ స్థల పట్టాలు రాని వారి పేర్లను నమోదు చేసుకుని అధికారులతో మాట్లాడి సహకరించాలని మురికి నీటి కాలువ, త్రాగునీటి సరఫరా విద్యుత్ దీపాల , వ్యవసాయానికి కరెంటు సరఫరా, ట్రాన్స్ ఫారం లా మార్పులు జనన మరణ సర్టిఫికెట్లు ఆదాయం కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇప్పించుటకు సహకరించాలని, రోడ్డు నిర్మాణాలు , చెరువులు కుంటలు మరమ్మత్తులు చేయించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చినదని ఇటీవల ఆటో యజమానులకు 15000 రూపాయలు కూడా ఇచ్చిందని జీఎస్టీ పై గ్రామస్తులకుఅవగాహనకల్పించాలని , గ్రామ స్థాయి నాయకుడు అవినీతికి పాల్పడితే అధికారులను బెదిరించిన, గత ప్రభుత్వం నాయకుల వలే మీరు ప్రవర్తించిన నేను సహించనని పార్టీ నుండి తొలగించడానికి చర్యలు తీసుకుంటానని కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శివకుమార్, ఎంపీడీవో శివశంకర్, ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ , ఆర్ఐ,నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి, పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర, అమర్నాథ్ రెడ్డి, కలప రవి, షేక్ షఫీ ఉల్లా, మల్లెల రెడ్డి భాష, పెద్ద పీర్ల మోదిన్ సాహెబ్, గోర్ల కిషోర్ నాయుడు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** గురిగింజకుంట గ్రామం నాయుని వారిపల్లి కు చెందిన గురిగింజకుంట వెంకటాద్రి నాయుడు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి బీసీ సాధికార సమితి పాలఏకరి రాష్ట్ర కన్వీనర్, కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు.) బుధవారం వెంకటాద్రినాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలోగోళ్ళకృష్ణమనాయుడుకోటికే సుబ్బారామప్ప నాయుడు, కాల్వపల్లెపాళెం మల్లికార్జున నాయుడు, మాజీ సర్పంచ్ కోటిరెడ్డి,కావలి అమరేంద్ర నాయుడు,కోపూరి రామకృష్ణమ నాయుడు, మోటకట్ల వెంకటరమణ నాయుడు రంగానివెంకటరమణ నాయుడు, రామాంజులు నాయుడు, మహేష్‌నాయుడుగురిగింజకుంట కృష్ణం నాయుడు గురిగింజ కుంటనాగ మల్లయ్య నాయుడు, గురిగింజకుంటరామచంద్రనాయుడు, గురిగింజ కుంట అంజి నాయుడు,అనీపినేని శేఖర్ నాయుడు , గోపాల్ నాయుడు, పవన్ కుమార్ నాయుడు, వెంకటరమణ నాయుడు, రెడ్డయ్య నాయుడు, ఉత్తయ్య నాయుడు,కాయలవాండ్లపల్లి సురేష్ నాయుడు, గాలివీటి రాజన్న నాయుడు గాలివీటి సాయికుమార్ నాయుడు గురిగింజ కుంట అమృత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com


# విశ్వంలో సెమీ కండక్టింగ్ టెక్నాలజీపై అవగాహన సదస్సు




**కురబలకోట,మేజర్‌న్యూస్** : అంగళ్లు సమీపం లోనివిశ్వంఇంజనీరింగ్‌కళాశాల నందు బుధవారం బి.టెక్,ఈసిఈ విద్యార్థులకు సెమీ కండక్టింగ్ టెక్నాలజీపై బుధవారం అవగాహన సదస్సును విశ్వంఇంజనీరింగ్ కాలేజ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఈసీఈ అధ్యాపకులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈఈ హెరాల్డ్ చీఫ్ ఎడిటర్ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ ఇండస్ట్రీ ఎలక్ట్రానిక్స్ రంగం లో పెరుగుతున్న అవకాశాలపై విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత విద్యా విధానంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ఇలాంటి టెక్ టాక్ ల ద్వారా విద్యార్థులు తాజా టెక్నాలజీ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.గౌస్ బాషా తమ ప్రసంగంలో సెమీకండక్టర్ పరిశ్రమ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనుందని,ఈ రంగంలో భారత్ గణనీయమైన ప్రగతి సాధిస్తోందని పేర్కొన్నారు.డీన్ అక్రిడేషన్స్ బి.డి.వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ కళాశాల ఎల్లప్పుడూ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడానికికట్టుబడిఉందని,పరిశ్రమలతో అనుసంధానం ద్వారా విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని వివరించారు.ఈసీఈ హెచ్ఓడీ సురేష్ బాబు ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ రంగంలో తాజా పోకడలు, ఆవిష్కరణలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ ప్రస్తుత విద్యా విధానంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉందని వివరించారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.నాగార్జున రెడ్డి కో-ఆర్డినేటరుగా వ్యవహరించి, కార్యక్రమాన్ని దిగ్గజయంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్.గౌస్ బాషా,డీన్స్ విభాగ అధిపతులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాలు సకాలంలో చెల్లించండి : ఏజీఎం సంతోష్ కుమార్

**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె ఐకెపి కార్యాలయంలో బుధవారం శ్రీనిధి ఏజీఎం సంతోష్ కుమార్ మరియు ఏపిఎమ్ గంగాధర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల లోని మహిళా సంఘాలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏజీఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా రుణాలు ఇవ్వడంతో పాటు సకాలంలో చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని సూచించారు.మహిళా సంఘాలకు చేయూత నివ్వడానికి శ్రీనిధి వారి ఆర్థిక అవసరాలకు ఎలాంటి హామీ లేకుండా రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. వీటి చెల్లింపుల్లో సైతం మహిళా సంఘాలు సకాలంలో చెల్లించడానికి ఐకెపి సంఘ మిత్రలు, వివో సభ్యులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం మండలాల వారీగా శ్రీనిధి ద్వారా ఇచ్చిన రుణాలు, చెల్లించాల్సిన బకాయిలపై సి.సి లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మేనేజర్



అమరావతి,సి.సిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ, సంఘ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్సలు

**వీరబల్లి, మేజర్‌న్యూస్** : వీరబల్లి మండలం గడికోట రైతు సేవా కేంద్రం పరిధిలో యడబల్లి గ్రామం నందు ఆంధ్ర ప్రదేశ్ పశుగణ అభివృద్ధి సంస్థ వారి సౌజన్యం తో పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడమైనది.. ఈ కార్యక్రమంలో 35 ఆవులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, 83 పశువులకు పిడుదుల నివారణ మందు పిచికారి చేయడమైనది. 350 గొర్రెలకు, 35 దూడలకు నట్టల నివారణ మందు, 89 సాధారణ చికిత్సలు చేసి సంబంధిత రైతులకు ఎముకల పొడి మినరల్ బ్లాక్ ఉచితంగా పంపిణీ చేయడం అయినది. ఈ



కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ రాయచోటి ఉపసంచాలకులు డాక్టర్ డి మాలకొండయ్య మాతృ శాఖ తరపున జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడమైనది. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పెయ్య దూడల అభివృద్ధి గురించి వివరించారు. డివిజనల్ కార్యాలయం డాక్టర్ శశికళ గాలికుంటు వ్యాధి నివారణ మరియు టీకాల గురించి అవగాహన కల్పించడం అయినది. వీరబల్లి పశు వైద్యాధికారి డాక్టర్ గణేష్ పొదుగు వాపు వ్యాధి మరియు మహాత్మ గాంధి నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గారంటీ స్కీమ్ ద్వారా రైతులకు 10 సెంట్లు నుంచి 50 సెంట్ల వరకు పశుగ్రాసం 100 శాతం రాయితీతో పెంచుకొనవచ్చు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండలంలో పనిచేస్తున్న పశు వైద్య సిబ్బంది, పశుసంవర్ధక శాఖ సహాయకులు మరియు గోపాలమిత్ర ఎస్ రవికుమార్ పాల్గొన్నారు.

# జీవన ఎరువుల వాడకం ఎంతైనా అవసరం



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** పీలేరు మండలంలోని మిట్టపల్లి గ్రామం నందు కెవికె, కలికిరి వారి ఆధ్వ్యంలో బుధవారం జీవన ఎరువుల వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్యమైన జీవన ఎరువులైన అజోల్లా, రైజోబియం, అజటో బాక్టర్, ఫాస్పేట్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం విడుదల బ్యాక్టీరియా మొదలగు వాటినివరి,అపరాలు,వేరుసెనగమొదలగు పంటల లోతగిన సమయంలో సిఫారసు చేసిన పద్ధతులలో ఉపయోగించి తక్కువ పంట వ్యయంతో కాలుష్య రహిత దిగుబడులను అందుకోవాలని కె.వి.కె, కలికిరి సమన్వయకర్త డాక్టర్ కె.మంజుల పిలుపునిచ్చారు. ఉదాహరణకు అజోల్లా అనే నారు పీచు మొక్క పంటకు నత్రజనిని అందిస్తుంది. రైజోబియం కూడా నత్రజనిని అందజేస్తుంది. ఈ జీవనఎరువులువాతావరణంలోనినేలలోని పోషకాలనుమొక్కకు అందేటట్టు చేస్తాయి. ఇవి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి మరియు కెవికె,కలికిరి నందు అందుబాటులో ఉన్నాయి. ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల నుంచి కొనుగోలు చేయాలని తెలిపారు. పీలేరు, వ్యవసాయాధికారి రమాదేవి మాట్లాడుతూ రైతులు వరి, వేరుశనగ మరియు ఇతర పంటలలో జీవన ఎరువులు వాడి రసాయనఎరువులతగ్గించినేల సారాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త శ్రీ సోమ శేఖర్ బాబూ, గ్రామ వ్యవసాయ సహాయాదికారి రాధిక మరియు రైతులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత,మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

**- 5వ వార్డు టిడిపి ఇంచార్జి కొప్పల హరినాథ్ స్పష్టం**

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మునిసిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో పరిశుభ్రత,మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వార్డ్ టిడిపి ఇన్చార్ కొప్పల హరినాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో ఆలయ నిర్మాణం చేపట్టిన స్థలంలో చెత్తచెదారం పేరుకుపోవడంతో శుభ్రం చేయించి, మరోచోట పైప్ లైన్ దెబ్బతినడంతో సొంత నిధులతో మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో ఇప్పటికే వార్డులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ముఖ్యంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు.ఇటీవలే మరమ్మత్తుకు గురైన బోరుకు పైపులు,మోటార్ అమర్చి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందన్నారు.వార్డు ప్రజల శ్రేయస్సుకు అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు.ఎమ్మెల్యే జహా సహాయ,సహకారాలతో వార్డును మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు సైతం వార్డు పరిశుభ్రతకు సహకరించాలన్నారు. చెత్తా



చెదారాన్నిఎక్కడపడితేఅక్కడపడవేయకుండా మున్సిపాలిటీవారుఏర్పాటుచేసిన చెత్తకుండీలలో వేయాలనిసూచించారు.వార్డుప్రజలకుఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకుసిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

# అశ్విని వైద్యశాలను సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు




**పీలేరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పీలేరులోని ఎస్వీ డీలక్స్ వీధిలో ఉన్న అశ్విని వైద్యశాలను అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం సాయంత్రం స్థానిక వీఆర్వో సుధాకర, స్థానిక పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. ఈ వైద్యశాలగత5 సంవత్సరాలుగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా డాక్టర్ శ్రమంత్ కుమార్ రెడ్డి, డాక్టర్ అశ్విని నడుపుతున్నారు. రోగులు ఉదయం సాయంత్రం రెండు వేళ్ళలో వైద్యం చేయించుకుంటున్నారు. ఈ వైద్యశాలను ఆధునిక పరికరాలతో అమర్చి సిబ్బందిని కూడా నియమించుకున్నారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో ఈ వైద్యశాలకు ఎలాంటి అనుమతులు లేవని ఫిర్యాదు అందడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో వారు బుధవారం సాయంత్రం సీజ్ చేశారు.




# సంతకాల సేకరణ ఉద్యమం తరహాలో జరగాలి

**- మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్** : రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమం తరహాలో నిర్వహించాలని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.బుధవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలోగ్రామీణ,పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలన్న సత్సంకల్పంతోఅప్పటిసీఎంవైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేశారని, అయితే నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను అడ్డుకునేందుకు వైసీపీ ప్రజల నుంచి సంతకాల సేకరణను చేపడుతోందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఏ ఒక్క మంచి కార్యక్రమాన్ని అమలు చేయకపోగా,గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రజాపయోగ పథకాలను ప్రైవేటీకరించడం రద్దు చేయడమే అజెండాగా పనిచేస్తుందన్నారు.దీనికి తోడు ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్,వైసీపీ నేతలపై తప్పుడు కేసులు,వేధింపులు,అరెస్టులకే కూటమి ప్రభుత్వం పరిమితమైందన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రతి పంచాయతీలో పారదర్శకంగా నిర్వహించాలని,గురువారం ఉదయం వాల్మీకిపురం మండలం జర్రవారిపల్లె పంచాయతీ వడ్డిపల్లెలో,అనంతరం అయ్య వారిపల్లె పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి, మండలపార్టీఅధ్యక్షులుపులిశివారెడ్డి,దండు జగన్మోహన్ రెడ్డి,అప్పుల్ల, కమలాకర్ రెడ్డి,వెంకటరమణారెడ్డి,నాయకులు నీళ్ల భాస్కర్,జమీర్ అలీ ఖాన్,రవి కుమార్ రెడ్డి,అబ్దుల్ కలీమ్,శ్రీధర్ రాయల్,హరి,కోర్టు సుబ్బారెడ్డి, జయ చంద్రారెడ్డి, రాజగోపాల్ రెడ్డి,జయ రామచంద్రయ్య, రామకొండారెడ్డి,రియాజ్ అహ్మద్ ఖాన్,ఆనంద్,రవి,బావాజీ, షావత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణే ప్రధమ కర్తవ్యం

### మదనపల్లి డిఎస్‌పి మహీంద్రా - ప్రమాదాల నివారణకు ముదివేడు పోలీసుల వినూత్న ప్రయోగం




**కురబలకోట, మేజర్‌న్యూస్:** ప్రాణాల రక్షనే ప్రజల ప్రధమ కర్తవ్యం కావాలని మదనపల్లి డి ఎస్‌పిమహీంద్రాసూచించారు. ముదివేడు పోలీసులు ఇందుకోసం వినూతన బోర్డులు ఏర్పాటు చేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు, మదనపల్లి సబ్-డివిజన్ డి.ఎస్.పి మహేంద్ర,మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ పర్యవేక్షణలో, ముదివేడు పోలీస్ స్టేషన్ పరిదిలో రోడ్డు ప్రమాదాలు అదికంగా జరుగుతున్నందున రోడ్డు బద్రత, రోడ్డు సేఫ్టి కార్యక్రమంలో భాగంగా ఒక వినూత్న, ప్రజావిధేయమైన చర్య చేపట్టారు. ప్రతి సంవత్సరం రహదారులపై అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మరియు రూల్స్ ఉల్లంఘనల వలన అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రాణ నష్టాలను తగ్గించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. మదనపల్లి సబ్ డివిజన్ డి.ఎస్.పి మహేంద్ర పర్యవేక్షణలో ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో, అన్నమయ్య జిల్లా పోలీస్ - మదనపల్లి సబ్ డివిజన్ పేరుతో ఒక పోలీస్ కార్ ఆకారపు కటౌట్ ను హైవే రహదారి పక్కన ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ నిజమైన పోలీస్ వాహనంలా కనిపించేలా రూపొందించబడింది. వాహనదారులు దూరం నుండే పోలీస్ వాహనం ఉందని భావించి తమ వాహనాల వేగాన్ని తగ్గిస్తారు. దీనితో పాటు, ఆ కటౌట్ పక్కన ట్రాఫిక్ యూనిఫామ్ ధరించిన పోలీస్ కానిస్టేబుల్ ఆకార బొమ్మను కూడా ఏర్పాటు చేశారు. ఇది నిజమైన ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లుగా కనిపించడం వలన వాహనదారుల్లో అప్రమత్తత పెరిగి రోడ్డు నియమాలను పాటించేలా చేస్తుంది.

ప్రజల్లో నిర్లక్ష్యపు డ్రైవింగ్ - ప్రమాదాలకు కారణం : డ్రైవింగ్ సమయంలో ప్రజలు అనుసరించే నిర్లక్ష్యపు అలవాట్లే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు చాలా మంది తమ వాహనాలను అధిక వేగంతో నడపడం, సీట్ బెల్ట్ వేసుకోకుండా, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు వంపులు (కర్వ్ క్రాసింగ్‌లు) వద్ద ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ముందున్న వాహనాలను ఓవర్టేక్ చేయడానికిప్రయత్నించడంవల్లేఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా మదనపల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీ మహేంద్ర గారు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ "ప్రజలు తమ ప్రాణాలను సురక్షితంగా కాపాడుకోవడం కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. వేగం తగ్గించడం, సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. కర్వ్ క్రాసింగ్‌ల వద్ద లేదా బ్లైండ్ టర్నింగ్‌ల వద్ద ఇతర వాహనాలను ఓవర్టేక్ చేయకూడదు. అలాంటి నిర్లక్ష్యం కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పోలీస్ శాఖ ప్రజల రక్షణకే కట్టుబడి ఉంది, కానీ ప్రతి డ్రైవర్ కూడా తన బాధ్యతను గుర్తించాలి" అని పేర్కొన్నారు.

పోలీసు శాఖ లక్ష్యం : అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి మార్గదర్శకత్వంలో ముదివేడు పోలీసులు చేపట్టిన ఈ వినూత్న ఆలోచన రహదారులపై భద్రతా వాతావరణం సృష్టించడమే కాకుండా, ప్రజల్లో అప్రమత్తత పెంచడంలో కీలక పాత్రపోషిస్తుంది. భవిష్యత్తులో ముఖ్యమైన జంక్షన్లు, హైవేలు, స్కూల్ జోన్లు మరియు ప్రమాదప్రధాన వంపుల వద్ద ఇలాంటి కటౌట్లు, రిఫ్లెక్టర్ బోర్డులు, అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందని అధికారులు తెలిపారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ముదివేడు పోలీస్ స్టేషన్ పరిదిలో విశ్వం కాలేజీ, కడప క్రాస్, దోమ్మన్నభావి సర్కిల్ వద్ద ఇలాంటిపోస్టర్స్ఏర్పాటు చేయడం జరిగింది. మదనపల్లె సబ్ డివిజన్ లో రోడ్డు ప్రమాదాలు అదికంగా జరిగిన బ్లాక్ స్పాట్ లలో మరియు రోడ్డు ప్రమాదాలు జరిగె అవకాసం వున్న రోడ్డులో ఇలాంటి పోస్టర్స్ ను భవిషత్ లో ఏర్పాటు చేస్తారు.

ప్రజలకు విజ్ఞప్తి : పోలీస్ అధికారులు ప్రజలను విజ్ఞప్తి చేశారు. రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించండి, హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించండి, మద్యం సేవించి వాహనం నడపవద్దు, వేగ పరిమితిని గౌరవించండి, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్త వహించండి. ఒక చిన్న జాగ్రత్త మీ ప్రాణాన్ని, మరొకరి ప్రాణాన్నీ కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో హైవే మొబైల్ సిబ్బంది, కానిస్టేబుళ్లు వెంకరేశ్వరులు, రమణ, సాంబశివలు పల్గిన్నారు. మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ శాఖ ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షితమైన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.

## సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు : పోర్డు డైరెక్టర్ లలితమ్మ



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లిలో బుధవారం మహిళా రైతుల దినోత్సవం పోర్డు డైరెక్టర్ లలితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయంలో పురుషుల పాత్ర తగ్గినా మహిళా రైతులు నాట్లు వేయడం, కలుపు తీయడం, నూర్పిడి నుంచి ప్రతి పనిలో మహిళా రైతులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పారు. నేడు మహిళా రైతులు సమాజంలో అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుండి ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించి సేంద్రియ ఎరువుల తో పంటలు పండించి పర్యావరణ పరిరక్షణ సాధించాలన్నారు. ఇందులో భాగంగా గుండ్లపల్లి లో ల్యాండ్ డెవలప్మెంట్ కార్యక్రమంలో రైతుల భూములను వ్యవసాయానికి అనుగుణంగా తయారుచేసి అందులో ప్రకృతి వ్యవసాయ పంటలు పండించి ఆదర్శంగా నిలవడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం, సేంద్రియఎరువులు, కషాయాలతో సేద్యం చేసి భావితరాల భవిష్యత్తు నిలపాలన్నారు. అనంతరంబీడుభూములరైతులకు ఉలవలు పంపిణీ చేపట్టారు. ఈకార్యక్రమంలోఫోర్డ్‌ప్రతినిధులురమణ, సంపూర్ణ, హేమంత్, నరసింహులు, అనిత, ఎమ్మార్పీఎస్ వేటా మల్లికార్జున, మహిళా రైతులు పాల్గొన్నారు.

## చిన్నారి గోపిక మృతిపై సమగ్ర విచారణ జరిపిస్తాం

- సుదర్శన్ కుటుంబానికి న్యాయం చేస్తాం
- రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**గాలివీడు, మేజర్‌న్యూస్ :** చిన్నారి గోపిక(14) మృతిపైసమగ్రవిచారణజరిపించి వారి కుటుంబానికిన్యాయంచేస్తామని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం చిన్నారి గోపిక మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని పూలు కుంట పంచాయితీ గుంటికాడ పల్లెకు వచ్చి వారి కుటుంబ సభ్యులైన సుదర్శన్ రెడ్డిని, నాగేశ్వర్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి గోపిక మృతికి కారుకులైన వారందరి పైన సమగ్ర విచారణ జరిపించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రేమ పేరుతో ముక్కుపచ్చల్లారని పసిబిడ్డలను వెంటాడి వేధించి మృతికి కారణమైన వారికి తగిన శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు తెలియజేశారు. పోలీసుల తీరుపై పలు అనుమానాలు చిన్నారి గోపిక మృతికి కారకుడైన ప్రధాన నిందితుడు దేవేంద్ర పై ఎఫ్ ఐ ఆర్ నమోదైన కొద్ది సమయంలోనే కోర్టులో సరెండర్ కావడం పట్ల పోలీసుల తీరుపై సర్వత్ర నిరసన వ్యక్తం అవుతున్నది. చిన్నారి గోపిక మృతికి కారణమైన వారిపైన కేసు నమోదు చేయడానికి ఒక రోజంతా సమయాన్ని తీసుకున్న పోలీసులు ప్రధాన నిందితుని పట్టుకోవడంలో అలసత్వం వహించడం పట్ల పోలీసుల తీరుపై ప్రజలు వివిధ రకాలుగాచర్చించుకుంటున్నారు చిన్న తప్పు చేసిన వ్యక్తులను వెంటనే పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చేపోలీసులుఅతిపెద్ద సంఘటన జరిగినా కూడా వెంటనే ఇందితుని పట్టుకోవడానికి పోలీసులు స్పందించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా అతి



చిన్న వయస్సు కలిగిన పసిపాపను మానసికంగా ప్రేమ పేరుతో వేధించడమే కాకుండా ఆమె మృతికి కారుకులైన వారందరిపై వెంటనే విచారించి ప్రధాన నిందితులతో పాటు అతనికి ప్రోత్సహించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పూలకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి మండల టిడిపి నాయకుడు కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు కొండారెడ్డి, నాగేశ్వరరావు, సాయి ప్రసాద్ రెడ్డి, రెడ్డి బాబు రెడ్డి ,నూలివీడు, గాలివీడు సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల కోసం పనిచేసే మన మంచి ప్రభుత్వం

- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
- 11,42,180 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన చమర్తి



**రాజంపేట,మేజర్ న్యూస్** : ప్రజల కష్టసుఖాల్లో ఆదుకోవడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యమని,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయం నుందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పురుషోత్తం 3,20,000, షేక్ రహమతుల్లా 26,9209, పులి సుబ్రమణ్యం 20,524, అత్తంజేరి రాజేష్ 43,734,కొనెశెట్టి పిచ్చయ్య 20,000, మన్నేరు జయహరి 86,178, వక్కాల గౌరీ శంకర్ 49,067, దొమ్మరాజు లక్ష్మీనారాయణ రాజు 11,000 భారతాల అమ్మని 43,184, ఎద్దుల రామకృష్ణయ్య 50,984, మల్లికే వెంకటరమణ 68,987,బాచెట్టిగారి లక్ష్మీదేవి23,603, గొల్ల వెంకటయ్య 73,210, కొమ్మి కోటేశ్వర 32,500కు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అందించారు. ముఖ్యమంత్రిసహాయనిధి అనేక కుటుంబాలకు ఆశా కిరణంగా మారిందని,తద్వారా ఎన్నోప్రాణాలను కాపాడబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీముఖ్య నాయకులు,ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పటాసుల విక్రయంపై నిబంధనలు తప్పనిసరి

### అతిక్రమిస్తే కఠిన చర్యలు - ఒంటిమిట్ట ఎస్సై పణయ్ కుమార్ రెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** దీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా విక్రయాలు ఊపందుకోనున్న నేపథ్యంలో, పటాసులు అమ్మే దుకాణదారులు ప్రభుత్వం విధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని ఒంటిమిట్ట ఎస్సై శ్రీ ప్రణయ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. బుధవారం నాడు విలేకరులతో మాట్లాడిన ఆయన, బాణాసంచా విక్రయించే ప్రతి వ్యాపారుడు తాసిల్దార్, పోలీస్, అగ్నిమాపకశాఖ అధికారుల అనుమతులతో పాటు అవసరమైన లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని సూచించారు నిర్మానుష ప్రాంతాల్లో మాత్రమే దుకాణాలు పటాసుల దుకాణాలను జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కాకుండా, ఊరికి దూరంగా ఉన్న నిర్మానుషప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, ప్రజల భద్రత దృష్ట్యా ఇది అత్యంత ముఖ్యమని వివరించారు. అలాగే ప్రతి దుకాణంలో నీరు, ఇసుక, అగ్నిమాపక సౌకర్యాలు అందుబాటులో ఉండాలని చెప్పారు నిబంధనల ఉల్లంఘనకు లైసెన్స్ రద్దు: ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా బాణాసంచా విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు అధిక ధరలకు అమ్మకూడదు. పటాసుల ధరల్లో అధిక లాభాల ఆశతో ప్రజలను మోసం చేయడం వంటి ప్రవర్తనను సహించబోమని, ప్రామాణిక ధరలకే విక్రయాలు జరగాలని దుకాణదారులను సూచించారు. ప్రజలు కూడా అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని, అటువంటి దుకాణాలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు ఈ సందర్భంగా ప్రజలందరూ దీపావళిని సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని, పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే బాణాసంచా కాల్చాలని ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట మండలం గుండ్లపల్లి గ్రామ పరిధిలోని 110వ కిలోమీటర్ దగ్గర ఉన్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ పుంగనూరు బ్రాంచ్ కాలువను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువ ఈరోజు మధ్యాహ్నం తెగిపోయిందని తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్.ఎన్.ఎస్.ఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లతో కలిసి కాలువ దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి, నీటి ప్రవాహం ఎటు వెళ్తుందో వివరాలు అడిగారు. ఇంజినీర్లు సమాధానమిస్తూ ం కాలువ నుండి సమీపంలోని చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని తెలిపారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, సమీప చెరువులకు నీటిని సురక్షితంగా మళ్లించే ఏర్పాట్లు చేయాలని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేశారు. హంద్రీనీవా కాలవ సమీప గ్రామాలలోని జెసిబి ట్రాక్టర్ ఓనర్ లను వీఆర్వో, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచు, కొంతమంది కూలీలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇలాంటి అత్యవసర పరిస్థితులలో ఏవేళలో అయినా వచ్చేందుకు సిద్ధంగా ఉండే విధంగా తరచుగా సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంకా ఏదైనా ఇలాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసి ఇలాంటి పంట ప్రాణానిష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాలువకు గండి పడినప్పుడు తాము ఇబ్బందులు పడుతున్నామని త్వరగా బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను గుండ్లపల్లి ప్రజలు కోరగా... దీనికి సంబంధించి ప్రపోజల్ ఉన్నదని త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ఎజెండా



**కలకడ, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలకడ మండల పరిధిలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల వారీగా నాయకులు అధికారులతో పిలిచి మాట్లాడారు అధికారులు నాయకులకు సమన్వయం చేసుకుంటూ పనులు చేయాల్సి ఉంటుందని అభివృద్ధికి ఆటంకం లేకుండా ఒకరికొకరు సహకరించుకుని సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాగునీరు సమస్య సమస్యపై అక్కడక్కడ పైపులైన్లు పగిలిపోయి సమస్య తలెత్తుతోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అన్ని పంచాయతీల పరిధిలో భూ సమస్యలు, ముటేషన్ సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ అంతరాయం, పట్టణాల పరిధిలో పారిశుద్ధ్య లోపం తో తలెత్తే సమస్యలు, మురుగు నీటి పారుదలకు చేపట్టాల్సిన పరిస్థితి పనులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలు విన్న ఎమ్మెల్యే అధికారులు విధిగా మీ పరిధిలోని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అధికారులపై రాజకీయంగాఎలాంటిఒత్తిడిఉండబోదని,అన్నఎమ్మెల్యే ఇక్కడ పనిచేయలేకుంటే మరెక్కడ పని చేయలేరని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలకు తావు లేకుండా జాగ్రత్త తీసు కోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారులు ఎంత లంచం తీసుకుం టున్నారు అనేది తమ దృష్టికి వచ్చిందని దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. ప్రజలను కార్యాలయాలచుట్టూతిప్పుకోకుండా పనులు చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు అన్ని పంచాయతీల క్లస్టర్ల పరిధిలో ఉన్న గ్రామ సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించి పనులు చేయాల్సి ఉంటుందని ఆయన చెప్పారు. పనులు చేయడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు కూటమి సంబంధించిన నాయకులు కార్యకర్తలు వస్తే అధికారులు స్పందించాలని ఆయన చెప్పారు. కొంతమంది అధికారులు తమ మాట వినడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించినఎమ్మెల్యేఇలాఅయితేసహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, అధికారులు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బర్సి మహోత్సవాన్ని విజయవంతం చేయండి



## – ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు బి.నాగు నాయక్ పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఈనెల 18వ తేదీ తిరుపతి పట్టణం,విద్యుత్ నగర్ వేదాంతపురం వద్ద శ్రీస్వామి హథీరాం బావాజీ విగ్రహ ప్రతిష్ట మరియు బర్సి మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు బి.నాగు నాయక్,జనరల్ సెక్రెటరీ బి.శంకర్ నాయక్,ట్రెజరర్‌బి.రవీంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో బంజారా పెద్దలతో నూతన కార్యచరణ కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోకల్లా మొట్టమొదటి బంజారాల ఆరాధ్య దైవం హథీరాం బావాజి ఆలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 18వ తేదీ (శనివారం) ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కన్నులు పండుగలా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వెంకట ముని ప్రసాద్ (పులివర్తి నాని) చంద్రగిరి ఎమ్మెల్యే,అరిణి శ్రీనివాసులు తిరుపతి ఎమ్మెల్యే,బి.ఆర్.నాయుడు టిటిడి చైర్మన్,డాలర్ దివాకర్ రెడ్డి,తుడా చైర్మెన్,భానుప్రకాష్ రెడ్డి టి.టి.డి బోర్డ్ మెంబర్,మబ్బు దేవానంద రెడ్డి టి.డి.పి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,పసుపులేటి హరి ప్రసాద్ జనసేన రాష్ట్రప్రధానకార్యదర్శి,జె.బి.శ్రీనివాస్ టిడిపి ప్రతినిధి, నరసింహ కార్పోరేటర్ తిరుపతి,ఆలయ వ్యవస్థాపకులు మరియు ధర్మకర్త బి.శివా నాయక్ విద్యుత్ నగర్,వేదాంతపురం,బి.వెంకట రమణ నాయక్ ఆలయ కార్యనిర్వాహకులు ఏఐబిఎస్ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తదితరులు హాజరవుతున్నారని వారు తెలిపారు. కావున అన్నమయ్య జిల్లా నుండి పెద్దఎత్తున బంజారాలు తరలివచ్చి బర్సి మహోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ నాయకులు బి.రెడ్డి నాయక్,బి.మునస్వామి నాయక్,బి.శంకర్ నాయక్, ఎం.నాగరాజు నాయక్,బి కుమార్ నాయక్, ఎం.మనోజ్‌కుమార్ నాయక్,బి.శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ ఎంపీపీ రామిరెడ్డి దుర్గారడ్డి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు:మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం పేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగాకోడూరుపంచాయతీధర్మపురంనందు గ్రామస్థులతో కలిసి రచ్చబండ కార్యక్రమంనిర్వహించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డి . అంతేకాకుండా ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రమేష్ బాబు, జడ్పీటీసీ రత్నమ్మ, కోడూరు సర్పంచ్ శివయ్య , మాజీ మార్కెట్ చైర్మన్ సుబ్బ రామరాజు, మాజీ టూరిజం డైరెక్టర్ నాగేంద్ర, నందాబాల, మందల శివయ్య, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకుల సిద్దయ్య, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ రెడ్డి, ఆర్ వి రమణ, గోపి ,ఎంపీటీసీలు మహేశ్వర్ రెడ్డి, బండారు మల్లికార్జున,గనీ,పుష్పలత,వార్డ్‌మెంబర్లు సవరం ప్రకాష్,రాజా, శ్రీనివాసులు, నాగరాజా, మాజీ ఎంపీటీసీ ఆనంద్ యాదవ్, కొప్పల శంకరయ్య, బత్తల సుబ్రహ్మణ్యం, ప్రతాప్ రెడ్డి, షఫీ, దమర్ల సిద్ధయ్య, డివి రమణ , బత్తల మని, కాసారంఅరుణ,శ్రీరాములు,ప్రసాద్,లక్ష్మయ్య,గణేష్,షేక్ జబీర్, చింతకాయల నరసింహులు, ఎనమల చైతన్య, ధర్మాపురం రమణ, షేక్ గౌసియా, మరియు ధర్మాపురం యువత మహిళాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట మండలంలో ఎదురులేని నాయకుడు గజ్జల నరసింహారెడ్డి

## ఒంటిమిట్ట మండల యూనిట్ ఇన్చార్జి చంద్రపాల్. పెన్న పేరూరు. బూత్ కో కన్వీనర్. చినబాబు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా మరోసారి ఎంపికైన గజ్జల నరసింహారెడ్డి కి ఒంటిమిట్ట మండల యూనిట్ ఇంచార్జ్ చంద్రపాల్ మరియు పెన్న పేరూరు కో బూత్ కన్వీనర్ చినబాబు వారి అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా ఒంటిమిట్ట మండలంలో ఎటువంటి ప్రభుత్వ కార్యక్రమాలలో తన వంతు కృషిగా ఎంతో పట్టుదలతో కార్యక్రమాలు చేపట్టే ఇటువంటి నాయకుడు ఒంటిమిట్ట మండలానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా ఎంతో అవసరమని ఒంటిమిట్ట మండల ప్రజలు మరియు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి చంద్రపాల్. పెన్న పేరూరు కో బూత్ కన్వీనర్ చిన్న బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల గుండెల్లో నాటుకు పోయాయని చంద్రన్న ప్రవేశపెట్టే ప్రతి పథకం ప్రజల గుండెలను తాగుతున్నాయని ఒంటిమిట్ట తెలుగుదేశం మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి అన్నారు.



